# ఎవరు మారాలి?

ఇచ్ఛాపురపు రామచంద్రం



అంత వరకూ నడుస్తున్న అతని పాదాలు – అతని ప్రమేయం లేకుండానే ఒక్కసారాగి పోయే సరికి–

అతను త్రుళ్లి పడ్డాడు. ఆశ్చర్య పోయాడు అప్పుడు గమనించాడు.

తను ఆగినది – సూర్యారావ్ యింటి ముందు. చేదుగా అటు చూశాడు.

ఆయిల్లు యింకా అలాగే ఉంది కాని– దానిలో యిప్పుడు– సూర్యారావ్ ఉండడం మానేశాడు అలాగ అతనుండడం మానేసి ఆరు నెలలు దాటు తోంది

సూర్యారావ్ మంచి మనిషి మంచి స్నేహితుడు తన ప్రాణమిత్రుడు

ఆరోజులలో రోజూ అరగంటయినా అతనింటికి వొచ్చి కబుర్లు చెప్పకుంటే తప్పతో చేదికాదు

శ్యామల మాత్రం?

ఎంత మంచిదని! తనూ సూర్యారావూ అర్ధరాత్రి వరకూ అర్ధంలేని మాటలు మాట్లాడేసుకుంటూ కూర్చున్నా – విసుక్కునేది కాదు. వినేది!

గంటకోసారి టీ యిచ్చేది మగవాడి సిగరెట్ నసహ్యించుకోని కొంచెం శాతం ఆడవాళ్లలో శ్యామల ఒకతె. ఆలస్యమయితే – అక్కడ భోజనం చేయనిదే తనని యింటికి వెళ్ల నిచ్చేది కాదు.

వాళ్ళది – ప్రేమ వివాహమట. అది తనకు తెలియదు కానీ చాలా అన్యోన్య దాంపత్య మని మాత్రం తెలుసు. ఒకరంటే ఒకరికి ప్రాణమే. వాళ్లకి పిల్లలు లేరు. ఇంకా అతనికిరవైతొమ్మిది ఆమెకిరవై నాలుగేగా! ఎప్పుడో పుట్టక పోరు. వాళ్ల దాంపత్యం చూస్తూంటే తన కప్పుడప్పు డనిపించేది – మగవాడు పెళ్లి చేసుకున్నాక కూడా జీవించ డానికి సుఖపడడానికి అవకాశం ఉండొచ్చునని.

ఆ సాయంత్రం.... త్వరలో జరపబోయే జనరల్ బాడి మీటింగుకి సెక్రటరి రిపోర్టు తయారు చేసే కార్యక్రమంలో పడ్డారిద్దరూ. తను మంచి సెక్రటరి అనిపించుకో గలిగాడంటే ముఖ్య కారణం సూర్యారావే. ఆఫీసులో ...బయట.... ఎక్కడయినా తన కుడి భుజమే అతను.

అర్ధరాత్రయింది. రిపోర్టు సంతృప్తి కరంగా తయారయ్యే సరికి. అక్కడే భోజనం చేసి – రూముకి వొచ్చి –పడుకున్నాడు.

ఉదయం ఆలస్యంగా లేచి. ఆఫీసుకి బయలుదేర బోతూంటే.. .

పిడుగులాంటి వార్త తను నమ్మలేక పోయాడు భయంతో కుప్ప కూలి పోయాడు శ్యామల ముఖం ఎలా చూడడం?

దుఃఖం భరించ లేక పోయాడు... ఎలాగో వెళ్లాడు సూర్యారావింటికి.

సూర్యారావు – నిశ్చలంగా . నిద్రపోతున్నట్లు పెదవులమీద చిరునవ్వుతో . నమ్మ బుద్ధి కాలేదు ఎక్కడో ఏదో పొరపాటు జరిగి ఉంటుందనిపించింది. లేక పోతే . రాత్రి అర్ధరాత్రి వరకూ తనతో మాట్లాడుతూ. పనిచేసిన సూర్యారావు . తెల్లవారే సరికి చచ్చి పోవడ మేమిటి?

తను – సాక్షి భూతంగానే మిగిలి పోయాడు– జరగవలసినవి ఎవరో జరుపు తూంటే. ఎంత మంచి వాడు సూర్యారావ్! మంచి వానికి మరణ మే సాక్షి అంటారు అందుకే కాబోలు . వినాదైన్యేన జీవితం, సునాయాసేన మరణంగా బతికిన కొంచెం ఏళ్ళూ హాయిగా బ్రతికేసి – చివరికి చిరునవ్వుతో చనిపోయాడే బాధ లేకుండా పాపీ చిరాయువవునో కాదో కాని పుణ్యాత్ములూ మంచివాళ్ళూ మాత్రం మహా తొందరగా మరణిస్తారు అని రుజువు చేశాడు. అసలు – సూర్యారావ్ చనిపోవడ మేమిటి? చాలా ఆరోగ్య వంతుడు. వ్యసనాలు లేనివాడు. రోజూ వ్యాయామం చేసేవాడు. ఇంత హటాత్తుగా.... తన వెర్రి కాకపోతే చావుకి కారణముంటుందా? మృత్యువు హటాత్తుగా కాక పోతే మందలించి వొస్తుందా?

తనని తనే ఓదార్చుకో లేక పోయాడు. శ్యామలనేం ఓదార్చగలడు?

పదిరోజుల వరకూ – సూర్యారావు లేని ప్రపంచం శూన్యంగా తోచింది.

అప్పుడు కలిగింది – జ్ఞానోదయం. ఎంతయినా అతను తనకి మిత్రుడు మాత్రమే. శ్యామలకి – భర్త, జీవిత సర్వస్వం.

ఆ సాయంత్రం.... దిగులు చెందిన హృదయంతో నడిచాడటు.

బయట వెలుగు గానే ఉంది కానీ ఆ యింట్లో మాత్రం చీకటి గానే ఉంది.

ఔను... ఆ యింటి వెలుగు ఆరిపోయింది శాశ్వతంగా

"ఎవరది?"

'నేనే' విశ్వాన్ని."

"మీరా!. . రండి. . కూర్చోండి .. వారు ... లేరు శాశ్వతంగా. లేరు .. ఎన్నటికీ, రారు .." ఏడ్చేసిందామె. అసలే శోకదేవతలా.... మూర్తీభవించిన విషాదంలాగ ఉందామె.

అతనికి చాలా దుఃఖం వొచ్చింది. కాని –కర్తవ్యమూ, బాధ్యతా జ్ఞాపకం చేసుకుని హృదయాన్ని దుపులో ఉంచుకున్నాడు

'ఊరుకోండి పోయిన వాళ్ళదృష్ట వంతులు. ఎప్పటి కయినా అందరమూ పోవలసిన వాళ్లమే కాని.. ఆక్షణం వరకూ బతకాలి. పోయిన వాళ్ళతో మనం పోలేము."

ఆమె ఏడుస్తోంది – తలను మోకాళ్ళ మధ్య ఉంచుకుని.

విశ్వమూ కొంచెం సేపు మౌనంగా ఉండి పోయాడు బరువు హృదయంతో

ఈ కొంచెం సేపటిలోనూ అతను చాలానే గ్రహించ గలిగాడు

శ్యామల తరపు వాళ్ళు కాని.... సూర్యారావ్ తరపుగానీ ఎవరూ వొచ్చినట్లు లేరు. అథవా.... వొచ్చినా – వెంటనే వెళ్లి పోయినట్లున్నారు– దహనం జరిగిన వెంటనే – శ్మశానం నుంచి సరాసరి రైలుకే.

ఇంకొకటి కూడా గ్రహించాడు. ఇంటి ఆర్థిక పరిస్థితి కూడా ఏమీ సౌఖ్యంగా లేదని. ఇన్సూరెన్సంటే – చూద్దాం... చేద్దాం అని వాయిదాలు వేసేశాడు సూర్యారావు బతికున్నన్నాళ్ళూ. ఎక్కువ సర్వీసు లేదు కనుక గ్రాట్యుటీ కూడా ఎక్కువరాదు. మెడికల్ బెనిఫిట్సూ తదితరములూ వొచ్చినా అవి శ్యామలకి ఆట్టేకాలం సరిపోవు బతకడానికి.

"మీరు ఉద్యోగం చేయడమే నయమనుకుంటాను– అన్ని విధాలా. మీకు అవసరమూ, అర్హతలూ, అవకాశాలూ అన్నీ ఉన్నాయి. రూలు ప్రకారం మీకు అపాయింట్ మెంట్ వొస్తుంది. ఎంతో జీవితం ఉంది ముందు...."

మొదట – తల అడ్డంగా ఊపింది. తరువాత ఓ పావు గంట నచ్చజెప్పేక అంగీకరించింది, సూర్యా

రావంటే అందరికీ అభిమానం అపైన తను గట్టిగా ప్రయత్నించడం... నెల తిరిగే సరికి శ్యామలకు అపాయింట్ మెంట్ వొచ్చింది. ఆ రోజు - ఆమెను ఆఫీసుకి తీసుకు వెళ్లేందుకు తనే వొచ్చాడు "సిద్ధంకండి".

"నేను సిద్ధమే"

అతను తెల్లబోయాడు "ఇలాగా! ఇలాగేనా?"

ఆమె - తల వొంచుకుంది

అతను - సందేహిస్తూనే అన్నాడు. 'దుఃఖాన్ని హృదయంలో దాచుకోవాలనీ, సంతోషాన్ని పంచుకోవాలనీ అనేవాడు సూర్యారావ్. నువ్వు నవ్వితే నీతో పాటు నలుగురూ నవ్వుతారు. కాని- నువ్వేడిస్తే నీతో వొక్కరూ ఏడవరని కూడా అనేవాడు. అందుకే సూర్యారావ్ అందరికీ హితుడయ్యాడు. అందరికీ జ్ఞాపకం ఉండి పోయాడు'

తన ఉద్దేశం ఆమె కర్థమయినట్లే ఉంది లోపలికి వెళ్లి.. ముఖం కడుక్కుని చీరె మార్చుకు వొచ్చింది. మునుపటి కంటె కొంత నయంగా కనిపిస్తూంది తన జీవిని దాచుకోవలసి వొచ్చింది సూర్యారావ్‌ని ఎంతగానో ప్రేమించిన శ్యామల - యీ [illegible] తయారవడానికి తక్కువ బాధపడి [illegible] బలిపశువు కావాలని అలంకరించుకుంటుందా?

అది - అప్పటి. ఆరునెలల క్రిందటి కథ.

ఆడవాళ్ళు అతి త్వరగా మారిపోతారనీ.. చివరకు వాళ్ల ప్రేమలు కూడా నీటి బుడగలే అని - బ్రహ్మచారయిన తనకి తెలియదు. ఆఫీసులో ఆమెను ఎక్కువగా పలకరించడం ఆమెకే మంచిది కాదనీ, ఒంటరిగా ఉండే ఆమె యింటికి సాయంత్రాలు వెళ్లడం - ఆమెక్షేమం కోరిన వారు చేయవలసిన పనికాదనీ - తను ఆమెకి కొంచెం దూరంగా ఉంటూ వొచ్చాడు. సూర్యారావ్ మరణంతోనే తన సెక్రటరి పదవి వొదిలేశాడు

ఒక్క నెలలో శ్యామల - చాలా... అసహ్యంగా మారి పోయింది

ఆడవాళ్ళు ఎంత తొందరగా - ఎక్కువగా - మారి పోగలరు!

గాడీ డిజయినులున్న చీరెలు. ముఖాన బొట్టు జడ మెడలో నగలు అన్నిటికీ మించి - అందరితోనూ గలగల నవ్వుతూ పూసుకుని పలికరింపులు వొక్క - తనతో తప్ప


కొత్త బిచ్చగాడు పొద్దెరగడని. కొత్తగా వొచ్చిన స్వేచ్ఛ హద్దులూ అపాయాలూ ఎరుగదు కాబోలు ఆమె - సూర్యారావనే భర్తని మరచి పోయినట్లే.. అసలు తనకి పెళ్లనేదే కానట్లే - ప్రవర్తిస్తూంటే తనకి ఆడవాళ్ళ మీదుండే విశ్వాసాలూ విలువలూ నశించి పోసాగాయి క్రమక్రమంగా ఆఫీసులో తను వినే మాటలు.

"శ్యామల నాతో కాఫీ తాగింది గురూ!"

"ఆమె నాతో సినిమాకి వొస్తానంది

"నిన్న - అరగంట వాదించుకున్నాం ఫిక్సీలో సీరియల్ గురించి".

"శ్యామల చాలా ఫాస్ట్."



"ఐ లైక్ హర్"

అలాగ. గూఢార్థాలతో ... నీచంగా. ఆమె గురించి.. ఆఫీసులో నలుగురూ అనుకుంటుంటే తనకి గుండె కుతకుతలాడేది. ఆమె - సూర్యారావ్‌కి చాలా ద్రోహం చేస్తున్నట్లు బాధ వేసేది. అంతలోనే.. శ్యామలదీ తప్పు కాదేమో అనిపించేది. సూర్యారావ్ యిప్పుడు లేడు చచ్చి పోయాడు చనిపోయిన వాళ్ల కోసం బతికున్న వాళ్ళు చనిపోనూ లేరు, చనిపోనక్కర్లేదు ఆమె జీవితం

ఆమెయిష్టం స్వేచ్ఛా జీవి ఒంటరి తనెవరు ఆమెను శాసించడానికి?

అలాగ ఆలోచించ బోయేవాడు కాని మనస్క రించేది కాదు సూర్యారావ్ జ్ఞప్తులలోకి వొచ్చేవాడు.

అందుకే ఆమెకు తను కావాలని దూరమయ్యాడు

కాని యిప్పుడు.. ఒక్కసారి ఆమె ముందుకి వెళ్ళి గతం జ్ఞాపకం చేసి . సూర్యారావ్‌ని గుర్తు చేసి, మందలించాలన్న-

ప్రలోభానికలొంగి పోయాడు విశ్వం

ఆ యింటి వేపు నడవ కుండా ఉండలేక పోయాడు

వరండాలోనే – లోపలినుంచి మాటలు వినపడుతూంటే

ఆగిపోయాడు ఆకంఠం రామగోపాల్‌ది. రామ్ గోపాలంటే కొలీగ్ అతనికి చాలా మంచి పేరేమీ లేదు

వెనక్కి తిరిగి వెళ్ళి పోవాలనిపించింది కాని.. అదేక్షణంలో రామ్‌గోపాల్ బయటకు వొచ్చాడు అతని వెనుకే శ్యామల. రామ్‌గోపాల్ తనని చూసి కూడా చూడనట్లు చాలా హడావిడిగా.. ఎవరో తరుము కొస్తున్నట్లు వెళ్ళిపోయాడు

'రండి చాలా కాలానికి " ఆహ్వానించిదామె

"రాకూడని సమయంలో వొచ్చినట్లున్నాను. ... "

ముల్లులాగ అన్నాడు

"లేదు మంచి సహయానికే .. రావలసిన సమయానికే వొచ్చారు ప్లీజ్... వొక్కనిముషం .",

## నీతి – అవినీతి

పాలల్లో
నేడు
నీళ్ళు కలిశాయి
నీతి
అవినీతి సంగమించాయి!
పాలల్లో కలిసిన నీళ్ళను
రేపు
పెరుగు ప్రక్కకు నెట్టేస్తుంది!
నీతి
అవినీతి అవిశ్రాంత పోరాటంలో
నీతి
అవినీతిని నెట్టేసి
నిలకడగా నిలుస్తుంది!

—అడిగోపుల వెంకటరత్నమ్

## ఎవరు మారాలి?

కూర్చోమని కుర్చీ చూపి –లోపలికి వెళ్ళింది

ఎందుకో అతని కర్థ మయినట్లనిపించింది. కోపం రాలేదు కానీ జాలి వేసింది

ఆమె టీ పట్టుకుని వొచ్చింది. ఒకనిముషంలో కాదు అరు నిముషాలలో. ఆమెను చూసిన అతనికి సారి కోపం వొచ్చింది.

మనుషులు చెడ్డవాళ్లయినా క్షమించ వొచ్చు కానీ – అబద్ధాలాడే వాళ్ళూ నటించే వాళ్ళూ ఎంత మాత్రమూ క్షమార్హులు కారు– అనుకున్నాడు మనసులో టీ – అతనికి రుచించడం లేదు విషంలా అనిపిస్తుంది

మీరు వొచ్చి చాలా కాల మయింది నాకు ఉద్యోగం వొచ్చే వరకూ ఏం వొచ్చారో వారు చనిపోయాక. ఆతరువాత ."

అతను తన చాలా కోపాన్ని దిగమింగు కుందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు ఆ మాటకొస్తే – తనెవరు? ఆమె ఎవరు? 'సూర్యారావనే వంతెన కూలిపోయాక– ఆమెకీ తనకీ మధ్య ఏ సంబంధం మిగిలిందని తన కామెను మందలించే అధికారం కాని అవసరం కానీ మిగిలి ఉంది?

"నేను సూర్యారావ్‌ని మరచిపోలేక పోయాను– మి అంత త్వరగా" ఏదో బలహీనత ... ఆ చివరి – విషపు బాణం లాటి మాటను అనకుండా ఆపలేక పోయింది. ఆమె గుండెలలోకి గురిచూసి వేయ కుండా నిలువనిచ్చింది కాదు

ఆమెకళ్ళల్లోకి నీళ్ళు వొచ్చాయి ఐనా – చిరునవ్వు నవ్వింది –అతని అజ్ఞానానికో ?ందర పాటుకో జాలి పడుతున్నట్లు 'నేన మరిచి పోలేదు– నిజంగా మీరు నమ్మగలిగితే అంది


"మిమ్మల్ని చూసే వారు నమ్మలేర్మాట


"నన్ను చూస్తున్న వారు – నమ్మాలి నిజాన్ని నమ్మదలచుకుంటే

"అంటే?" అతని కర్థం కాలేదు శ్యామల






ఏమిటంటున్నది? ఆమె ఎంత అబద్ధాలకోరూ. నటి. నంగనాచి ఐపోయింది! కాకపోతే యీ వేషము నటనా ఏమిటి? ఆఫీసులో.. అందరి ఘుంగ— .కిల. కలకల... మాటలు.. గలగల నవ్వులు. ర. గురంగుల చీరెలు" అలంకారాలు సీతాకోక చిలుక.. ఔను ఆఫీసులో శ్యామల – సీతాకోక చిలుక. ఇప్పుడు .. తనని వంచించడానికి గొంగళి పురుగు వేషం వేసింది నిరాభరణంగా... తెల్లచీరెలో... బొట్టూ అవీ లేకుండా. నిజంగా – విధవలాగ .నటన!

'మీరు – నన్ను చూస్తున్నారుగా." అందామె – యింకా తనని మోసం చేయడానికే పూనుకున్నట్లు.

"ఒక ఆంగ్లోక్తి ఉంది. ఒకరు – వొకరిని – వొకసారి వంచించ గలరు ఒకరు – అందరినీ – ఒక సారి మోసగించ గలరు కాని ఒకరు అందరి నీ అన్ని సార్లూ మోసగించ లేరు."

మోసం అనేదాన్ని నేర్పింది మీరే దాని వెనుక వొచ్చే పరిణామాల గురించి చెప్పనయినా చెప్ప కుండా... హెచ్చరించ నయినా హెచ్చరించకుండా" బాణం లాగ తగిలిందామె మాట అతనికి. "నేనా!" నిర్విణ్ణుడయ్యాడు.

"మీరే !... నేను నాలాగ... నిజమయిన నాలాగ ఉండేదాన్ని – మీరానాడు అలాగ– ఆ సలహా... ఆజ్ఞ. యివ్వకపోతే...."

"నేనేం సలహా .. ఆజ్ఞ యిచ్చాను?"

'మొట్ట మొదటి రోజు – ఆఫీసులో చేర బోడానికి. నేను నాలాగా బయలు దేరబోతే – మీరే మన్నారు?"

"ఏమన్నాను?" నిజంగానే అతనికి జ్ఞాపకం లేదు.

"దుఃఖాన్ని హృదయంలో దాచుకోవాలి. ప్రదర్శించ కూడదు. నువ్వు నవ్వితే నీతో నలుగురు నవ్వుతారు కానీ నీ ఏడుపుతో ఒక్కరూ శ్రుతి కలరు. ఈ ప్రపంచంలో ఆహ్లాదకరంగా కనిపించడం ప్రతి మనిషి విధీ. రూపం – ఎదుటి వారికి నీరసం కలగ జెయ్యకూడదు..."

అతను త్రుళ్ళి పడ్డాడు నిజమే. అలా అన్నట్లే గుర్తు. కాని.

"దాని అర్థం యిది కాదు–"

"ఏది కాదు?"

"భర్త చనిపోయిన మీరు – ఏమగవాడి వెనుక నయినా పడడానికి సిద్ధమే అన్నట్లు.. "

'విశ్వం!" భరించ లేనట్లరిచిందామె. "అర్థం చేసుకో లేక పోయింది నేను కాదు."

"మరెవరు?"

"మీ –– మగజాతే."

"అంటే?"

"వాతావరణాన్ని నిరుత్సాహ పరచకుండా.... కొంచెం అలంకరించుకుని... ఆనందం నటిస్తూ... నలుగురితోనూ సరదాగా ఉండడమనే నా అభిప్రాయాన్ని... నటనను.. అర్థం చేసుకోలేక పోయారు ఆఫీసులో వాళ్ళు అపార్థం చేసుకుని... " ... "రామ్‌గోపాల్ ఒక ఉదాహరణ".

విభ్రాంతుడై చూస్తున్నాడు విశ్వం.

"నేనేదో మగవాడికోసం వాచిపోయి – వాళ్ళ వెంట పడుతున్నట్లు తీసుకుని ... యింటికి కూడా వొచ్చేస్తుంటే..."

తప్పెవరిదన్నట్లు చూసింది శ్యామల – సూటిగా.

ఆమెకంఠంలోని... కళ్ళలోని... నిజాయితీ– ఆమె అసలు స్వరూపం యిదే అని చాలా నొక్కి చెబుతున్నా – కాదేమో .. ఆఫీసులో కనిపించేదే... సీతాకోక చిలుకదే అసలు రూపమేమో అన్న అనుమానం యింకా అతన్ని ఏ మూలో పట్టి పీడిస్తూనే ఉంది.

ఆ సంఘర్షణలోంచి...ఏది సత్యం? ఏదసత్యం? అన్న మీమాంసలోంచి... వొక... మానవత్వంతో కూడిన... సానుభూతితో నిండిన... సత్యంతో ప్రకాశిస్తున్న సలహా వొకటి... అతని ప్రమేయమూ ప్రయత్నమూ లేకుండానే బయట పడింది.

"శ్యామలా!" మెల్లగా పిలిచాడతను.

ఆమె అతని ముఖంలోకే చూస్తోంది... యీసారేం సలహా యిస్తాడో అన్నట్లు.

"ఈ మాటలు నేను లోగడ చెప్పే ఉంటాను అవే మళ్ళీ చెబుతూన్నా వాటి అర్థమూ వేరే, సందర్భమూ వేరే. సరిగా అర్థం చేసుకొండి దయచేసి.

పోయిన వాళ్ళతో పోలేము. పోము. బతకాలి. తప్పదు. బతకవలసి వొచ్చినప్పుడు ఎవరికోసం వాళ్ళు బతక గలరే కాని – చనిపోయిన వాళ్ళ కోసం ఎవరూ బతకలేరు అనవసరం కూడా అలాగ.

శ్యామలా! సూర్యారావ్ చనిపోయాడు

మీరు – జీవించి ఉన్నారు.

మీ జీవితం మీదే కాని మరెవరిది కాదు. పురుషాహంకారం నుంచి బయటకు వొచ్చి చెబుతున్నాను. మనస్ఫూర్తిగా. మీ జీవితాన్ని భవిష్యత్తునీ మీ యిష్టం వొచ్చినట్లు మలుచు కొండి. ఆస్వతంత్రమూ, అధికారమూ, హక్కూ– అన్నీ మీకున్నాయి. ఈ లోకం అద్దంలాంటిది మనుషుల ప్రతిబింబాలు తారుమారుగా. కుడి ఎడమగా. . ఎడమ కుడిగా అలాగే కనిపిస్తాయి యీ అద్దంలో. డోంట్‌కేర్.

మీరు – ఎవరో చేసిన బొమ్మ కారు. జీవమున్న మనిషి. కోరికలు....యిష్టాలు.. అయిష్టాలు.. అన్నీ కలిగిన మనిషి మీరు. మీ జీవితం మీదే తప్ప యితరుల దెంతమాత్రమూ కాదు.

దయచేసి – గతం మరచి పొండి నేను వొస్తాను..

ఆమెఅభ్యర్థనను కూడా వినిపించు కోకుండా – గబగబ యివతలికి వొచ్చేశాడు విశ్వం. అతనికి చాలా థ్రిల్లింగ్‌గా ఉంది. తనే ఆశ్చర్య పోయేంత గా తను ఎదిగి పోయినట్లనిపిస్తూ... చిత్రంగా ఉంది.

ఒక మంచి పని చేసినట్లు మనసుకి సంతోషంగా ఉంది. నిర్మలంగా అయిన హృదయంతో... అతను నడవ సాగాడు.

ఎదురుగా .. నిండుగా ఉదయిస్తున్న పున్నమి చంద్రుడు. మెల్లగా వొస్తున్న వెన్నెల. □